క్లుప్తంగా

శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట



అమ్మవారికి హారతి సమర్పిస్తున్న అర్చకులు

చంద్రగిరి : తిరుచానూరు పద్మావతీదేవి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు. శ్రీకృష్ణస్వామి మండపంలో వేడుకగా స్నపన తిరుమంజనం జరిపించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం రెండో రోజు పవిత్ర సమర్పణ ఉంటుందని అర్చకులు తెలిపారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జంగా కృష్ణ మూర్తి, శాంతారామ్, ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, అర్చకుడు బాబుస్వామి పాల్గొన్నారు.

నాన్ మెడికల్ వలంటీర్లకు శిక్షణ



శిక్షణను ప్రారంభిస్తున్న శ్రీహరిరావు తదితరులు

తిరుపతి తుడా : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాలియేటివ్ కేర్ సంస్థ ద్వారా రుయా జనరల్ సర్జరీ విభాగంలోని వలంటీర్లకు మూడు రోజుల శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ 30 మంది నాన్ మెడికల్ వలంటీర్ల శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. మంచం పట్టిన వారికి వైద్యసేవలందించే అవకాశం వలంటీర్లకు ఉంటుందని తెలిపారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, ఎస్వీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశర్లు, మెటర్నిటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల పాల్గొన్నారు

అక్టోబర్ 5న కనకదాసు విగ్రహావిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్ : భక్త కనకదాసు విగ్రహావిష్కరణను అక్టోబర్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు కనకదాస విగ్రహ కమిటీ కన్వీనర్ ఎం.వెంకటప్ప తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి సవితమ్మ సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ వద్ద పూర్ణకుంభం కూడలిలో కనకదాసు విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నేతలు ఎం.రెడ్డెప్ప, నంజుడప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి పూజ



ముత్యాలమ్మ ఆలయం

పాకాల : మండలంలోని కుక్కలపల్లె ముత్యాలమ్మ ఆలయంలో గణపతి పూజను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కుక్కలపల్లి దళితవాడలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేకంగా పూజలు చేపట్టారు. నవగ్రహ శాంతి జరిపించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆర్‌సీపురం ఎస్‌ఐగా భక్తవత్సలం



రామచంద్రాపురం : ఆర్‌సీపురం ఎస్‌గా భక్తవత్సలం నియమితులయ్యారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లె నుంచి బదిలీపై ఆయన వచ్చారు. శుక్రవారం ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. ఎస్‌ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను అరికడతామన్నారు. శాంతిభద్రతల రక్షణకు ప్రాధాన్యమిస్తామని వెల్లడించారు.

14న ధర్మ సమ్మేళనం



మాట్లాడుతున్న స్వరూపానంద స్వామీజీ

తిరుపతి కల్చరల్: దేవాలయాలు, మఠాలు, పీఠాల ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా ఈనెల 14వ తేదీన విజయవాడలో ధర్మ సమ్మేళనం నిర్వహించనున్నట్లు స్వరూపానంద స్వామీజీ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. మహేష్ స్వామి, మాధవి, జి.కృష్ణకుమార్ పాల్గొన్నారు.

నేడు చలో విజయవాడ

చంద్రగిరి : ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం చలో విజయవాడ చేపట్టినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ వెల్లడించారు. శుక్రవారం ఈ మేరకు విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. నేతలు వరుణ్ కుమార్, మోహన్, రాకేష్ రెడ్డి, అరుణ్ కుమార్, దామోదర్ పాల్గొన్నారు.

చిరస్మరణీయులు సర్వేపల్లి



ఎస్వీయూ పరిపాలనా భవనం వద్ద..



ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో..



స్విమ్స్ యూనివర్సిటీలో..

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- మహనీయుని మార్గంలోనే పయనిద్దాం
- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు మరువలేం
- అంజలి ఘటించిన అధ్యాపక బృందం

తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయులని వివరించారు. విద్యారంగం అభివృద్ధికి కృషి చేసిన అజరామరులను తెలిపారు. మానవీయ విలువల రక్షణకు అవిశ్రాంతంగా శ్రమించిన త్యాగధనుడని వెల్లడించారు. గురువు గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి భారతరత్న పురస్కారం అందుకున్న మేధావి అని స్పష్టం చేశారు. సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహోన్నత వ్యక్తి చూపిన బాటలో అడుగులు వేయాలని సూచించారు. పిల్లల భవితను తీర్చిదిద్ది దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం స్ఫూర్తివంతంగా విధులు నిర్వరిస్తున్న అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. – తిరుపతి సిటీ/ తిరుపతి తుడా



ఎస్వీ జూనియర్ కళాశాలలో..



ఎస్వీ వైద్య కళాశాలలో..



ఎస్పీడబ్ల్యూ కళాశాలలో..

నోటీస్ బోర్డు

- తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఉదయం 8.30 గంటలకు చండీహోమం.
- ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 10.30 గంటలకు విద్వాన్ సింగరాజు సచ్చిదానందం శత జయంతి స్మారకోపన్యాసం.
- ఆర్ఎస్ గార్డెన్స్‌లోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో ఉదయం 9.30 నుంచి శ్రీఅనంత పద్మనాభస్వామి వ్రత పూజ.
- డీబీఆర్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో.
- తిరుచానూరు పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు స్నపన తిరుమంజనం, అనంతరం పవిత్ర సమర్పణ.
- ఎస్వీయూలోని తారకరామా స్టేడియంలో ఉదయం 8.30 గంటల నుంచి కలెక్టర్ లెవెన్-ఎస్వీయూ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్

సమస్యల పరిష్కారానికి వినతి

తిరుపతి అన్నమయ్యసర్కిల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీటీడీ ఉద్యోగుల జేఏసీ నేతలు కోరారు. శుక్రవారం ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు వినతి పత్రం అందించారు. వడమాలపేట (పాదిరేడు)లో ఉద్యోగులకు కేటాయించిన ఇంటి స్థలాల్లో మౌలిక వసతుల కల్పనకు తుడా అనుమతులు మంజూరు చేయించాలన్నారు. పల్లంలో విశ్రాంత ఉద్యోగులకు కేటాయించిన 300 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని విన్నవించారు. ప్రత్యేక అధికారుల నియామక నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు. జేఏసీ నేతలు జి.వెంకటేశం, జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం. ప్రసాదరావు, ఎ.వాసు, కె.ఇందిర, మహేష్, కృష్ణమూర్తి, నీమియ నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్ : మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ మహ్మద్ ఖాద్రీ నేతృత్వంలో శుక్రవారం కృష్ణాపురం ఠాణా వద్ద అన్నదానం చేపట్టారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మానవులను సన్మార్గంలో నడిపించే దిశగా ధర్మబోధనలు చేసిన మహనీయుడు ప్రవక్త అని, ఆయన ధర్మసూత్రాలను ఆచరించి సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాల్సిన అవసరముందని తెలిపారు. కార్పొరేటర్ పొన్నాల చంద్ర, సాకం ప్రభాకర్, సయ్యద్ తహి ఖాద్రీ, ఉస్మాన్ ఖాద్రీ, ఉస్మాన్ ఖాద్రీ, టీపు ఖాద్రీ, షేక్ ఇస్మాయిల్, పరీద్‌భాషా, ఎంవీఎస్ మణి, బోటాబాయ్, చాంద్ బాషా, మీర్జా సాహెబ్, మొహద్దీన్ బాషా, షేక్ హరూన్ బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ



శ్రీరాములును పరామర్శిస్తున్న మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్ : మండలంలోని పుదిపట్లకు చెందిన వైఎస్సార్‌సీపీ ఆర్‌టీఐ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములును పార్టీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునీశ్వర రెడ్డి, నేతలు భానుకుమార్ రెడ్డి, కోటీశ్వర రెడ్డి, మన్నూరు శివ, ముని, తులసీ రెడ్డి, సెల్వం, మల్లారపు వాసు, గోపి, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన 'క్వాంటమ్' సదస్సు



విద్యార్థులతో అతిథులు, అధ్యాపకులు

తిరుపతి సిటీ : కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో క్వాంటమ్ టెక్నాలజీపై ఐదు రోజులుగా సాగుతున్న సదస్సు శుక్రవారంతో ముగిసింది. అనంతపురం జేఎన్‌టీయూ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్వాంటమ్ టెక్నాలజీ ప్రాముఖ్యత, భవిష్యత్ పాత్రపై ఆమె ప్రసంగించారు. కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందరెడ్డి, కన్వీనర్ మునిశంకర్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ శిరీష జన్మదినోత్సవం



మేయర్‌తో భూమన కరుణాకరరెడ్డి, అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం/తిరుపతి తుడా : నగర మేయర్ డాక్టర్ శిరీష పుట్టినరోజు వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతిపురంలోని నివాసంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. భూమన ఈ మేరకు భగవద్గీతను మేయర్‌కు అందించారు. పార్టీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త అభినయ్‌రెడ్డితో కలిసి సత్కరించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శిరీష కేక్ కట్ చేశారు. అధికారులు, కార్పొరేటర్లు, నేతలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రగిరిలో 'తబ్లిక్ ఇజ్తేమా'

- అనుమతులు లేకపోయినా సాగుతున్న ఏర్పాట్లు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పలు సంఘాలు



అగరాల సమీపంలో చేపట్టిన ఏర్పాట్లు

చంద్రగిరి : చంద్రగిరి సమీపంలోని అగరాల వద్ద తబ్లిక్ ఇజ్తేమా నిర్వహించనుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సౌదీ అరేబియా నిషేధించిన తబ్లిక్ జమాద్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11వ తేదీల్లో సుమారు 10వేల మందితో తబ్లిక్ ఇజ్తేమా చేపట్టేందుకు నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోయినా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. నిషేధిత సంస్థ నిర్వహించే కార్యక్రమాన్ని అడ్డుకోవాలని హైదరాబాద్‌లోని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే సనాతన ధర్మ పరిరక్షణ సమితి, హిందూ చైతన్య ఐక్య వేదిక, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హిందూ సంఘాలతో పాటు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దృష్టి సారించాలని రాజాసింగ్ కోరారు.

అధికార పార్టీ నేత సహకారం?

రహస్యంగా సాగుతున్న ఈ కార్యక్రమానికి అధికార పార్టీలోని ఓ మైనార్టీ నేత సహకారం అందిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. హిందూ పుణ్య క్షేత్రాల సమీపంలో ఇలాంటి చేపట్టడం, కూటమిలోని మైనార్టీ నాయకుడు అండగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సమావేశానికి అనుమతులు మంజూరు చేయకూడదని డిమాండ్ చేస్తున్నారు.

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

పాకాల : మహ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుని శుక్రవారం మండలంలోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేరసానిపల్లె పంచాయతీ తురకపల్లె నుంచి దామలచెరువు మీదుగా మొగరాలకు జెండాలను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ట్రైనీ ఎస్ఐ హరీష్ బందోబస్తు చేపట్టారు.

నేడు అనంత పద్మనాభ వ్రతం

తిరుమల: తిరుమలలో శనివారం అనంత పద్మనాభ వ్రతం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఊరేగింపుగా పుష్కరిణికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. పుష్కరిణిలో అభిషేకానంతరం ఆలయంలోకి వేంచేపు చేయనున్నారు.

పరిపూర్ణం..పవిత్రోత్సవం



తిరువీధి ఉత్సవంలో దేవదేవేరులు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో మూడు రోజులుగా చేపట్టిన పవిత్రోత్సవాలు శుక్రవారం నిర్వహించిన పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవం, రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిపించారు. పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ వీఆర్ శాంతి, ఏఈఓ ఏబీ నారాయణచౌదరి పాల్గొన్నారు.


వాకర్స్ కమిటీ ఎంపిక



కమిటీతో ప్రమాణం చేయిస్తున్న కృష్ణప్రసాద్

తిరుపతి కల్చరల్ : గొల్లవానిగుంట క్రికెట్ గ్రౌండ్‌లోని శివగణేష్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఎంపిక చేశారు. ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ హాజరై కమిటీ ఎంపిక చేపట్టారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా శంకర్‌రెడ్డి, శంకర్ నాయుడు, అధ్యక్షుడిగా రాజేంద్ర, ఉపాధ్యక్షుడిగా సుబ్రమణ్యం, కార్యదర్శిగా సోమశేఖర్‌రాజు, కోశాధికారిగా రఘురామయ్య, సహాయ కార్యదర్శిగా సుదర్శన్‌బాబు నియమితులయ్యారు. అనంతరం సభ్యులతో ప్రమాణాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సంఘానికి 100 కుర్చీలు, టేబుళ్లను సభ్యులు విరాళంగా అందజేశారు. శంకర్‌రెడ్డి, కిషోర్, నిర్మల్, చల్లా, మురళి, రమేష్, సాగర్, జీవీ రమణ పాల్గొన్నారు.

తిరుచ్చిపై వెంకన్న విహారం



ఊరేగుతున్న దేవదేవేరులు

చంద్రగిరి : శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శుక్రవారం బంగారు తిరుచ్చి వాహనంపై విహరించారు. ఈ సందర్భంగా ఉదయం దేవదేవేరులకు కనుల పండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేడుకగా ఊంజల్ సేవ చేపట్టారు. అనంతరం సర్వాలంకార శోభితుడైన శ్రీనివాసుడిని ఉభయ దేవేరులతో తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి ఊరేగించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటుకు డిమాండ్

తిరుపతి కల్చరల్ : ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వివిధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య నేతృత్వంలో శుక్రవారం వేమన విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం, ఆటో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.జయచంద్ర, ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ, ఐఎఫ్‌టీయూ ఆటో యూనియన్ కార్యదర్శి కె. విజయ్‌కుమార్ హాజరై ప్రసంగించారు. నేతలు మాధవ్‌కృష్ణ, చిన్నబాబు, లోకేష్, రాము, దీప, ప్రమీల, రాజగోపాల్, శ్రీనివాసులు, సురేష్, కుప్పయ్య, ప్రవీణ్, మురళి పాల్గొన్నారు.

క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రారంభం

తిరుపతి కల్చరల్: డీబీఆర్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ హాల్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోను ప్రదర్శనను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, భానుప్రకాష్, ఎస్‌బీఐ ఏజీఎం శ్రీనివాసులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో వచ్చిన ఆధునిక టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. క్రెడాయ్ చైర్మన్ కె.గోపినాథ్, అధ్యక్షుడు రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎక్స్‌పోను శని, ఆదివారం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. క్రెడాయ్ కోశాధికారి కె.హరికృష్ణ, ఉపాధ్యక్షుడు రాజేష్‌బాబు, కార్యదర్శి పి.నరసింహులు, సహాయ కార్యదర్శి పి.శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

వేడుకగా ఊంజల్ సేవ



నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణవేంకటేశ్వరాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి వేడుకగా ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం తిరుచ్చి వాహనంపై పద్మావతీదేవిని కొలువుదీర్చి ఊరేగించారు. ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, అర్చకుడు నరసింహభట్టాచార్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.